క్లుప్తంగా...

సామాజిక సేవలు స్ఫూర్తి దాయకం



చిక్కడపల్లిలో పండ్లను పంపిణీ చేస్తున్న సీఐ సంజయ్‌కుమార్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కందూరి కృష్ణ ఫౌండేషన్, సేఠ్ మాణిక్‌లాల్‌జీ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని చిక్కడపల్లి సీఐ ఎస్.సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం చిక్కడపల్లిలో సామాజికవేత్త, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కందూరి కృష్ణ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా సుమారు 1800 మంది పేదలకు పండ్లను పంపిణీ చేశారు. సీఐ మాట్లాడుతూ.. ఫౌండేషన్ ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ సహాయ సహకారాలు లేకుండానే స్వచ్ఛందంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం హర్షనీయమన్నారు. మాణిక్‌లాల్ అగర్వాల్, ఫౌండేషన్ ప్రతినిధులు హెచ్.గోవింద్‌రావు, న్యాయవాది కౌశిక్, జ్వాలవరలిని తదితరులున్నారు.

చలివేంద్రం ప్రారంభం



చిక్కడపల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసేవే ధ్యేయంగా కృషి చేస్తోందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు జగదీష్‌బాబు, రవిశంకర్‌గుప్తా, పీఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. ముఠా జైసింహ, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేష్, డివిజన్ అధ్యక్షుడు రాకేష్, నాయకులు ముఠా నరేష్, ఆకుల శ్రీనివాస్, బద్దం మోహన్‌రెడ్డి, జహంగీర్, పున్న సత్యనారాయణ, బత్తుల కిరణ్, హన్మంతు, యాసిన్, భాస్కర్‌రెడ్డి, విఠల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట: మండు వేసవిలో పాదచారుల దాహార్తి తీర్చడం అభినందనీయమని అంబర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ అశోక్ అన్నారు. బుధవారం అంబర్‌పేట డివిజన్ అరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు ఆనంద్‌గౌడ్ తదితరులున్నారు.

'మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం'



మాట్లాడుతున్న బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ మమతారాణి

కాచిగూడ: రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ మమతారాణి ఆరోపించారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దశరథలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన మహిళా మోర్చా కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా మోర్చా ప్రతినిధులు పార్టీ గెలుపుకోసం ప్రతినిత్యం కృషి చేయాలన్నారు. మహిళా ప్రతినిధులు రుక్మిణి, మంజులారెడ్డి, తులసి, కంచన్, స్వప్న, కావేటి లక్ష్మి తదితరులున్నారు.

కార్పొరేటర్ హౌస్ అరెస్ట్



కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ దంపతులను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

చిక్కడపల్లి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అక్రమ ఆరెస్టును ఖండిస్తూ వేంటనే బేషరతుగా విడుదల చేయాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్, బీజేపీ నగర యువజన నాయకుడు ఎ.వినయ్ కుమార్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం వారి నివాసంలో మాట్లాడారు. గాంధీనగర్‌లోని వారి నివాసంలో ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది ముందస్తుగానే హౌస్ అరెస్ట్ చేశారు.

'సంస్మరణ పూర్వక హరి కథాగాన' మహోత్సవాలు

నల్లకుంట: హరి కథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాస, హరికథా కేసరి దివంగత నేతి లక్ష్మీ నారాయణ భగవతుల శిష్య బృందం సంయుక్తాధ్వర్యంలో నల్లకుంట శంకరమఠం ప్రాంగణంలో ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు 'సంస్మరణ పూర్వక హరికథాగాన' మహోత్సవములు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.



ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జైసింహ తదితరులు



అంబేడ్కర్ శతాబ్ది భవన్‌లో గాడ్గేబాబా దళిత సేవా సమితి ఆధ్వర్యంలో..

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

జగ్జీవన్‌రామ్

అంబర్‌పేట్/ ముషీరాబాద్ జోన్ పరిధిలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం, విగ్రహాలకు పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ అని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కొనియాడారు.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం



శాస్త్రినగర్ కమ్యూనిటీహాల్‌లో..



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్



ఇందిరాపార్కు వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జి.రచనశ్రీ



నివాళులర్పిస్తున్న తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్



చిత్రాల్‌నగర్‌లో..



వైఎస్ఆర్‌టీపీ ముషీరాబాద్ కో- ఆర్డినేటర్ ఆకుల ప్రవీణ్ తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు



పార్సిగుట్ట చౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు


'బండి సంజయ్‌ను పదవి నుంచి తొలగించాలి'

ఎమ్మెల్యే ముఠా గోపాల్


ముషీరాబాద్: ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగా పదో తరగతి పరీక్ష పత్రాల లీకేజీలో కీలక పాత్ర పోషించి ఏ–1గా నిలిచిన బండి సంజయ్ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆరు డివిజన్ అధ్యక్షులతో కలిసి ఆయన మాట్లాడారు. దీనిపై బీజేపీ అధిష్టానం జోక్యం చేసుకుని బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

- ఒక పార్లమెంటు సభ్యుడై ఉండి తన వద్దకు వచ్చిన ప్రశ్న పత్రాన్ని పోలీసులు, సంబంధిత విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఇతరులకు సర్క్యులేట్ చేయడం సరికాదన్నారు.
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ నేతలు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.
- ప్రజలు కుట్రలు, కుతంత్రాలను గమనించాలని ఆదర్శ పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు నైతిక బాధ్యత చేకూర్చాలని కోరారు. ముఠా జైసింహ, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు రావుల పాటి మోజెస్, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌ప్రసాద్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులున్నారు.
- ముషీరాబాద్ డివిజన్ పార్సిగుట్ట చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సోమన్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముఠా జైసింహ మాట్లాడుతూ.. తమ స్వార్థ రాజకీయాల కోసం విద్యార్థుల భవిష్యత్తును ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు బీజేపీ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింగ్‌ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్‌చారి, దీన్‌దయాల్‌రెడ్డి, శోభ, లక్ష్మణ్‌గౌడ్, రాజు, వెంకటేష్, ఎయిర్‌టెల్ రాజు, సదా తదితరులున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



ఇందిరాపార్కు చౌరస్తాలో నిరసన చేస్తున్న బీజేపీ నేతలు



నింబోలిఅడ్డలో బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కాచిగూడ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బీజేపీ నేతలు, కార్యకర్తలు నింబోలిఅడ్డలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బుధవారం బీజేపీనేతలు కన్నె రమేష్‌యాదవ్, బండారు సంతోష్‌కుమార్, బి.బీమ్‌రాజ్, సుభాష్ పటేల్, రవియాదవ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. బండి సంజయ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నల్లకుంట : టీఎస్‌పీఎస్సీ ప్రశ్న పత్రం లీకేజీ నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టు అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వనం రమేష్ ఆరోపించారు. బండి అరెస్టును నిరసిస్తూ బుధవారం నల్లకుంటలో తెలంగాణ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

అంబర్‌పేట: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు. బుధవారం బాగ్‌అంబర్‌పేట రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, చుక్క జగన్ తదితరులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షులు భూషణ్‌చారి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.



నల్లకుంటలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

- గోల్నాక డివిజన్ బీజేపీ కన్వీనర్ రవీంద్రగౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఇందిరాపార్కు చౌరస్తాలో..

కవాడిగూడ: బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బీజేపీ కన్వీనర్ ఎం.రమేష్‌రాం ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్కు చౌరస్తాలో బీజేపీ నేతలు రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనుమతి లేదంటూ చిక్కడపల్లి పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేశారు. బీజేపీ కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, రమేష్‌రాం, పరిమళ్‌కుమార్, రంగరాజ్‌గౌడ్, ఎ.ప్రభాకర్‌గంగపుత్ర, కేశవరాజు, కుమార్‌గౌడ్, పరశురాం, లక్ష్మణ్, శ్రీను, అనిల్, హరీష్‌గౌడ్, రమేష్, సత్యనారాయణ, రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

పీఆర్‌సీ 30 అమలుపై ఉద్యోగ సంఘాలు హర్షం

చిక్కడపల్లి: జీహెచ్‌ఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యూసీడీ) ఉద్యోగులకు పీఆర్‌సీ 30 శాతం అమలుకు జీవో విడుదల చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు జీహెచ్‌ఎంసీ, యూసీడీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మధు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కార్మిక, ఉద్యోగుల పక్షపాతి అన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్, టీజీఓ అధ్యక్షురాలు మమత, టీఎన్‌జీఓ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్నాథం, ప్రవీణ్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు ఎండీ ఉస్మాన్, కట్టా అశోక్‌కుమార్, యాదయ్య, వెంకన్న, బాబు, బుచ్చమ్మ తదితరులున్నారు.

ఘనంగా హనుమాన్ వ్రతం

చిక్కడపల్లి: వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ హనుమత్ వ్రతం ఘనంగా నిర్వహించారు. బుధవారం స్వామివారికి మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాలు సమర్పించి భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ మురళీప్రసాద్, ఈఓ ఎం.దేవనాథం, ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ రామకృష్ణ, జి.కె.రమణ, గణేష్, పద్మ బాసాని, అర్చకులు లక్ష్మీపతిశర్మ, కె.కృష్ణమూర్తి, వెంకటాద్రి, పురుషోత్తమాచారి, ఎస్‌బీవీఎస్ ఆచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

'పల్లెపల్లెకు ఓబీసీ.. ఇంటింటికి బీజేపీ' ప్రచారం

కాచిగూడ: బీజేపీ రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ఆలే భాస్కర్ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 6 నుంచి బీజేపీ అవిర్భావ దినోత్సం సందర్భంగా 'పల్లెపల్లెకు ఓబీసీ.. ఇంటింటికి బీజేపీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వినోద్‌యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ గడపగడపకు కరపత్రాలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈనెల 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఓబీసీ జిల్లా నేతలు అచ్చిని రమేష్, కిషోర్‌కుమార్, సత్యనారాయణ, ప్రణయ్‌సింగ్, వెంకటేష్, ఎస్.వెంకట్, స్వామిగౌడ్, విజయ్, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పూలే దంపతుల విగ్రహ సాధన దీక్ష.. !

కవాడిగూడ: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు అవుతున్నా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో సామాజిక సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే, తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయకపోవడం బీసీల ఆత్మగౌరవం దెబ్బతీయడమేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలు ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామన్నారు. బుధవారం దోమలగూడ ఇందిరాపార్కు చౌరస్తాలో బీసీ భవన్‌లో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెల 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కూడళ్లలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 7న 136 బీసీ కులాల అధ్యక్ష, కార్యదర్శులతో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పూలే దంపతుల విగ్రహ సాధన దీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్‌గౌడ్ బీసీ సంఘాల నాయకులు జాజుల లింగంగౌడ్, రాజేందర్, నరేష్, మధు, నాగరాజు, ఆంజనేయులు, రాజు, అర్జున్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ముషీరాబాద్‌లో శోభాయాత్ర

ముషీరాబాద్: కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ దేవాలయం నుంచి సికింద్రాబాద్ తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు నిర్వహించే శోభాయాత్ర ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల మీదుగా సుమారు 2–3 గంటల పాటు కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

- నారాయణగూడ ఫ్లైఓవర్ వద్ద ముషీరాబాద్ నియోజకవర్గంలోకి సుమారు 12 గంటల ప్రాంతంలో ఈ శోభాయాత్ర ప్రవేశించి చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, అశోక్‌నగర్, గాంధీనగర్, ఎల్‌ఐసీ బ్రిడ్జి, మ్యారియట్ హోటల్ నుంచి సీజీఓ టవర్స్ మీదుగా బైబుల్ హౌజ్‌కు చేరుకుంటుంది.
- పోలీసులు మూడంచెల భద్రతతో పాటు నిఘా కెమెరాలతో పర్యవేక్షిస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ నుంచి భోలక్‌పూర్ మీదుగా వెళ్లకుండా ఈ యాత్రను గాంధీనగర్ మీదుగా దారి మళ్లిస్తున్నారు. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, జాయింట్ కమిషనర్, డీసీపీ, ఏసీపీలు ఇప్పటికే రూట్‌లను పరిశీలించారు. ఇక రాత్రి నుంచే రోడ్లకు అటూ ఇటూ భారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు.

రాంనగర్‌లో శోభాయాత్ర..

- రాంనగర్‌లోని అభయ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి సాయంత్రం 6 గంటలకు హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ శోభాయాత్రను నిర్వహిస్తున్నారు. రాంనగర్ చౌరస్తా, చేపల మార్కెట్, బాకారం బొమ్మల గూడి నుంచి యాత్ర కొనసాగుతుందని ఉత్సవ కమిటీ సభ్యుడు గడ్డం నవీన్, కె.రవిచారి, నవీన్‌గౌడ్, మద్దూరి శివాజీ, ఎర్రోళ్ల సతీష్, రాకేష్, ఉదయ్‌కుమార్‌లు ప్రకటించారు.
- చిక్కడపల్లి: హనుమాన్ శోభయాత్రకు భారీ భద్రత చర్యలు చేపట్టడం జరిగిందని నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ తెలిపారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చిక్కడపల్లి జోన్ ఏసీపీ ఎ.యాదగిరి, సీఐ సంజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్‌సింగ్ మాన్ మాట్లాడుతూ.. శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గౌలిగూడ రామమందిర్ నుంచి మొదలై నగరంలోని ప్రధాన మార్గాల మీదుగా తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి చేరుకుంటుందన్నారు. శోభాయాత్ర సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. శోభయాత్ర ముగిసే అంతవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
- సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, అడిషనల్ డీసీపీ రమణారెడ్డి, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- సమస్య ఉన్న చోటే పరిష్కరించాలని..
- మరోచోట మరమ్మతులు చేపట్టడం సరికాదంటున్న బస్తీ వాసులు



కలుషిత తాగునీటిని చూపిస్తున్న బండమైసమ్మ నగర్ బస్తీ వాసులు

కవాడిగూడ: కలుషిత తాగునీటి సరఫరా అవుతుందని పలుసార్లు వాటర్‌వర్క్ అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కవాడిగూడ డివిజన్ బండమైసమ్మ నగర్ బస్తీ మహిళలు ఆరోపిస్తున్నారు.

- ఇటీవల బండమైసమ్మ నగర్‌లో దాదాపు రూ.2 కోట్లతో తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్‌ల ఆధునీకరణతో పాటు రోడ్ల నిర్మాణానికి అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు.
- సమస్య ఉన్న ప్రాంతాల్లో కాకుండా మరోచోట పైపులైన్ ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం విడ్డూరంగా ఉందని స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- బుధవారం నల్లాల్లో సరఫరా అయిన కలుషిత నీటిని చూపిస్తూ స్థానిక మహిళలు నిరసన చేపట్టారు.
- బండమైసమ్మనగర్‌లోని ఖాజీమియా గల్లీలో దాదాపు 40 ఇళ్లకు గత ఐదేళ్లుగా రోజూ నల్లాల్లో తాగునీటి సరఫరాలో కలుషిత నీరు సరఫరా అవుతుందని అనేకసార్లు ఫిర్యాదులు చేశామన్నారు.
- కలుషిత నీరు తాగడం వల్ల కొద్ది రోజుల క్రితం సరితా అనే మహిళ అనారోగ్యానికి గురై మృతి చెందిన ఘటన తెలిసిందే.
- ప్రస్తుతం కూడా తమ బస్తీలో అదే పరిస్థితి నెలకొందని దీనిపై జలమండలి అధికారులు, ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులకు విన్నవించినా ఇప్పటి దాకా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.
- బండమైసమ్మనగర్ బస్తీలో ఒకేసారి తాగునీరు, డ్రైనేజీ పైపులైన్‌లను ఆధునీకరించి నూతన రోడ్లను నిర్మించాలని స్థానిక మహిళలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో బస్తీ వాసులంతా కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు.

సామాజిక పరివర్తన కోసం పనిచేయాలి

మాజీ ఎంపీ రాపోల్ ఆనంద్‌భాస్కర్ వెల్లడి



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డును అందుకుంటున్న దళిత బహుజన ఫ్రంట్ ప్రతినిధులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రతి ఒక్కరూ సామాజిక పరివర్తన కోసం నిరంతరం పని చేయడమే సామాజిక కార్యకర్త కల్పనకు నిజమైన నివాళి అని మాజీ రాజ్యసభ ఎంపీ రాపోల్ ఆనంద్‌భాస్కర్ అన్నారు. ఆమె జయంతి సందర్భంగా కల్పన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం దళిత బహుజన ఫ్రంట్ సంస్థకు కల్పన మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ.. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కల్పన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.

- తనకు తానుగా రాజకీయ నాయకురాలిగా పరివర్తన చెంది రెండు దశాబ్దాల పాటు సామాజిక కార్యకర్తగా రాజ్యాంగ హక్కుల అమలు కోసం ఆమె కృషి చేశారన్నారు. చేనేత స్వరాజ్య వేదికను ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం పోరాడారన్నారు. భౌతికంగా దూరమైనా ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు, కల్పన ఫౌండేషన్ చైర్మన్ చారులత, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్, పులి కల్పన, ప్రీతిలత, ఫౌండేషన్ ప్రతినిధి యాదగిరి తదితరులున్నారు.

రూ.14 లక్షలతో అభివృద్ధి పనులు



డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. బుధవారం అంబర్‌పేట డివిజన్ చిలకమ్మగల్లీలో రూ.14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రాధాన్యతను బట్టి అభివృద్ధి పనులు చేపట్టి మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అధికారులు, బీఆర్ఎస్ నాయకులున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ

కాచిగూడ: మోతీ మార్కెట్ ప్రాంతానికి చెందిన ఉమామహేశ్వరి కూమార్తె అనసూయ వివాహానికి కల్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన రూ.1,00,116 చెక్కును బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అందజేశారు. బీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మదేవ్, కృష్ణాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'ప్రశ్న పత్రాల లీకేజీ బీజేపీ కుట్రే' : కాలేరు



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: 'పదోతరగతి ప్రశ్న పత్రాల లీకేజీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుట్ర ఉందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్' ఆరోపించారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్, ఆయా డివిజన్‌ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులతో కలిసి ఆయన మాట్లాడారు. 'బీజేపీ చేసే బాధ్యతారహిత చర్యల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని' ఎమ్మెల్యే కోరారు. ప్రశ్న పత్రాల లీకేజీపై ఎంతటి వారు ఉన్నా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఇలాంటివి సరికాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు సిద్ధార్థ ముదిరాజ్, చంద్రమోహన్, భూపతి లక్ష్మణ్, కృష్ణగౌడ్, అరుణ్‌కుమార్‌రెడ్డి, భీష్మ పాల్గొన్నారు.